


అర్జునుడి పని అయిపోయినట్లనిపించింది. ఇప్పు డిప్పుడే అంతా తెలిసిపోవటం మొదలైంది. అందుకనే అతనిలో ఉదాసీనత వ్యాపించింది. అతనిలో కలిగిన ఈ మార్పు ప్రపంచం పట్టి విశ్వాసంతో చూడసాగింది. ఇంట్లో ఏమున్నది ? ఏదిలేదు అనే విచారణ అతనిప్పుడు చేయటం లేదు ముసలాడి మాట ఎవరు లక్ష్యం చేస్తారులే అన్నట్లు— ఇప్పుడు సణగడంలేదు. ఎక్కువగా ఎవరితోటీ మాట్లాడటమూలేదు. ఇంట్లో చీకటిగా ఉన్నమూల చేతులు ముడుచు కూర్చుని ఏదో ఆలోచిస్తూ ఉండటం అలవాటయి పోయింది. కోడలు ఏది పెడితే అది తినటం— కాగా మనుమల వీపుమీద చేత్తో రాస్తూ కూర్చోవటం —ఇదీ పని.

అర్జునుని కొడుకూ, కోడలూ మంచివాళ్లనే చెప్పాలి. ముసలివాడిని విసుక్కొని, కసురుకొనే వాళ్లు కాదు. చేతనైనంతలో అతన్ని సుఖ పెడుతూనే ఉన్నారు. ఐనా అర్జునుడు ఉదాసీనత వదలలేదు. ఈ ప్రపంచంమీద, పిల్లా జెల్లా మీద, అదృష్టం మీద అతని కిప్పుడు మక్కువ లేదు. మాయాజాలంలో కట్టుపడి, జారిపోతూ చూస్తూ ఉండి పోయాడు. ఏమిటోగా అనిపిస్తున్నది గతం. జీవిత కాలమంతా పొట్టకోసం కష్టపడ్డాడు. వేలెడు ఆ తిత్తి నింపటానికి అడ్డమైన పనులూ చేశాడు. నిందలు మోపాడు. అవినీతి పనులు చేశాడు. తిట్లు తిట్టాడు. చెడును మంచిగా వర్ణించాడు. మంచిని చెడుగా రచించాడు. కాని జ్ఞానము కలిగి మనసు క్షుబితమై పోయింది. అతని కాలేయము కుతాకుతలమైనది.

ఇప్పుడు కూర్చుంటూ, లేస్తూ 'హరి— హరి' అనటం అలవాటయింది. గుళ్ళో 'హరి విజయం' పురాణ కాలక్షేపం జరుగుతున్నది. చీకటి పడగానే రెండు మెతుకులు నోట్లో వేసుకుని అర్జునుడు, కంబళి కప్పుకుని గుడి ముంగిట దుమ్ములో కూర్చుంటాడు. ధ్యానంగా పురాణం వింటాడు. మాష్టారుగారు చెప్పే నీతి, అతనికి నచ్చేది ! ఈ దేహము కేవలము మట్టి కుండ దానిమీద శ్రద్ధ చూపటం కానీ, అలంకరించటంగానీ వృధా. ఈ సంసారమే మిధ్య దాని వెనకాలబడి జీవిత కాలాన్ని వృధా చేసుకో కూడదు. అన్నిటికన్న 'హరి'నామమే సత్యము. హరినామ స్మరణకన్న వేరే మార్గములేదు.— పుస్తకం చదివి చెప్పే మాష్టారుగారి మాటలు అర్థానికి వచ్చినవి. వంటరిగా కూర్చుని హరినామ స్మరణ చేశాడు కూడాను.

"రూపము చూడగనె కన్నులు,
ఆనందము కలిగెనె సఖీ—"

అనే జ్ఞానోబా వ్రాసిన అభంగ్ పాడుతుంటే అతని హృదయములో అలలు అలలుగా భక్తి భావం చెలరేగేది. ముడతలు పడిన బుగ్గలమీద నుంచి జారుతున్న నీటి బిందువులను తుడిచి వేసుకుంటూ— ఇక ఒకసారి పండరి పోయిరావాలి. చంద్ర భాగా నదిలో మలినమైన ఈ దేహాన్ని ముంచాలి. 'సంత్' జనులకాళ్లు పట్టుకోవాలి. మనస్సు తృప్తి పొందేటంత వరకూ తాళాల నాదమూ భజన, మృదంగ స్వరమూ వినాలి. పాండురంగని నామమూ వినాలి. ఎవరివల్ల పిండం నాశనమైందో ఆహారిని తన దగ్గరికి రప్పించుకున్న ఆ చోఖా సమాధి చూడాలి. రాతిమెట్టులాగా నీ ద్వారం దగ్గర వాసం చేస్తానన్న— నామదేవుడు ఏ మెట్టుమీద కాపున్నాడో ఆ మెట్టుమీద తులసీ మాల పెట్టాలి. క్రిందపడి భక్తితో దొర్లాలి. సుందరమైన ఆ ధ్యానము కన్నురాల చూడాలి నల్లని ఆ శ్రీరూపం పాదాలమీద తలనుంచాలి. రంగశిలమీద నాట్యం చేయాలి. గుడిలో నిల్చుని అహోరాత్రులూ విఠోబా నామస్మరణ చేయాలనిపించింది.

అందుకనే ఒక రోజు రాత్రి కొడుకుతో అన్నాడు. "ఒరే నేను పండరి యెళ్తాను. ఒకసారి బగమంతుడ్ని సూడాలనిపిత్తుంది"— కొడుకు వూళ్ళో అడుక్కొని కవళం తీసుకొచ్చాడు. తలపాగా తీసి నేలమీద కూర్చుని చిన్న పిల్లాడిని తగ్గరకు తీసుకొన్నాడు. వాడు తండ్రిమీసాలు లాగుతున్నాడు. తండ్రి చెప్పిన మాటలు విని తన కొడుకుని వళ్ళోకి తీసుకుని ముద్దు పెట్టుకుంటూ— "ఈ నిర్బల శరీరంతో ఎలా ఎల్తావ్? నడవలేవు—" అన్నాడు. కోడలు చిన్నవాడికి పాలిస్తున్నది.

"ఇంత ఆలస్యంగా చెబుతున్నారే ? తీర్థానికి వెళ్ళేవాళ్ళు చాలామంది మన వూరివాళ్ళు ఎప్పుడో వెళ్ళిపోయారు. ఇక తోడెవరున్నారు ? ఒక్కరే ఎలా వెళ్తారు ?" అన్నది. అర్జునిడికి బాగా వినపడలేదు. చెవిదగ్గర చేయి పెట్టుకొని కొడుకు దగ్గరగా జరిగాడు.

"ఏమంటున్నార్రా ?"

కొడుకు గొంతుపెద్దదిచేసి ముసలాడి చెవి దగ్గర నోరుపెట్టి అరిచాడు—" "యాత్రకెళ్లే అందరూ వెళ్లిపోయారు. ఇక తోడెవ్వరున్నారు— ? వోపిక లేకుండా ఎలా వెళ్తావు నడిచి ?"

కోడలు మళ్ళీ అన్నది— "తీర్థం రోజుల్లో తొక్కిడిగా ఉంటుంది. రోగమూ రొష్టూ ఉంటయ్. గవర్నమెంటు ఉద్యోగులుంటారు. చేతుల్లో సూదులు పొడుస్తారు. ధాటీ చేస్తారు. ముసలివాళ్ళు తట్టుకోలేరు. అక్కడ—" నేలమీద చెయ్యి ఆనిస్తూ కొడుకు వంక చూస్తూ అర్జునుడు అన్నాడు "అరే యెళ్తారా— పడుతూ లేస్తూ— నా కాళ్ళకి బలం ఆ యిటోబాపే యిత్తాడు" అప్పుడు కోడలు అన్నది "ఆ— ఇటోబా ఇత్తాడు బలం. దోవలో పలానికి పోవుంటే చాలు— ఏమైనా ముసలితనంకదా ?" అర్జునుడు నేలవంక

**చూస్తూ మాట్లాడలేదు. కొడుక్కి కష్టం తోచింది. పెళ్ళాం వంక చూస్తూ తండ్రితో** అన్నాడు. "నీకు వెళ్లాల నుంటే వెళ్దువుగానిలే. కాని నడిచిమాటుకు వద్దు. బస్సులో వెళ్ళ—" అర్జునుడు కళ్లు మూసుకుని తల అడ్డంగా తిప్పాడు.

"నేను బస్సులో యెళ్లేదిలేదు — ఇక్కడ మనం సిరితో తూగుతున్నాం— డబ్బు ఖర్చుపెట్టుకొని బస్సులో యెళ్లేదిలేదు—" ఎవరూ మాట్లాడలేదు. కోడలూ మాట్లాడలేదు కొడుకు పిల్లాడి చెవిలో 'కుర్ కుర్' మని వాడిని నవ్వించాడు. పిల్లాడు చక్కిలిగింతకు ఎగిరెగిరి నవ్వుతూ కాళ్ళు నేలకు రాస్తూంటే కోడలు కూడా కౌతుకంతో చూస్తూ ఉండి పోయింది. అర్జునుడు వంటిమీద ఉత్తరీయాన్ని గుండ్రగా చుడుతూ సర్దుకు కూర్చుని— "నాకు తెలుసు. మీకు నచ్చకపోతే మాట్లాడనే మాట్లాడరు. సంబంధ లేనట్లు—"

కాళ్ళు దగ్గరికి తీసుకుని కూర్చున్నాడు.కొడుక్కి కష్టమనిపించింది. ముసలితనంలో తన తండ్రి కోరిక **తను తీర్చకపోతే ఆయన ఆత్మ కొట్టుకుంటుదనే శంక కలిగింది. అందుకని భార్యతో అన్నాడు** —"ఆయన్ని పోనీరాదూ — ముసలితనం దేవుడి మీద భక్తి సహజమైన సంగతే. ఆయన మనసు ఈ లోకంలో సిదలేదు. చివరి రోజుల్లోనన్నా భగవంతుడిని చూడనీ—" మొగుడి మాటకు వత్తాసుకోనమన్నట్లు ఆమె అన్నది. "వెళ్ళమన రాదూ పాపం ! నేనెక్కడ ఎద్దంటున్నాను. అందరూ అంటున్నారూ ఇప్పుడు మనల్ని కూడా దేవాలయంలోనికి రానిస్తున్నారట. 'ఇటుబా' కాళ్ళమీద తలపెట్టుకోవచ్చుట—" భార్యకూడా ఒప్పుకోగానే కొడుకు తండ్రి చెవిలో అరిచాడు. "వెళ్ళయ్యా! మాకేం అయిష్టంలేదు — తీర్థం రోజులుగా— దోవలో ఎవరో ఒకరు తోడు దొరక్క పోరు — యాత్రికులు రద్దీ ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తుంది—"

"వెళ్ళిరా మామా ! చాలామంది మన వాళ్ళు —చనిపోయిన వాళ్ళు ఇంతకు ముందు వెళ్ళి దర్శనం చేసుకు వచ్చారంటారు—"

"వ్వ ! వ్వ ! ఆ తుకారామ్, హరిజనుడు గర్భ గుడిలోకి పోయి భగవంతుడి పాదాలమీద తల పెట్టి వచ్చాడు. గాంధీ తాత రాజ్యంలో ఇంక ఖండాలుడు కూడా గర్భగుడిలోకి వెళ్ళాడు. ఆ పుణ్యపురుషుడు గాంధీ తాత మన వాళ్ళకి దేవ దర్శనం కలిగించాడు.

"మునుపు మనవాళ్ళ నీడ కూడా ఇంకోళ్ళ మీద పడటానికి వీలుండేదికాదు. త్రోవలో ఉమ్మి వేయటాని కాస్కారముండేదా ? మెడకు 'లోటా' కట్టుకుని దాంట్లో ఉయ్యాల్సిందే గాని ఆ రోజులు వెళ్ళి పోయినై. హరిజనుల వనవాసం పూర్తయింది."

"అవును— పూర్తయింది. మామగారూ మీరు వెళ్ళండి వెళ్ళి 'ఇటుబా'ను చూచిరండి—"

కొడుకూ, కోడలూ, అలా అనటంతో అర్జునుడి మనసు తేలిక పడింది. తుకారామ్ మాదిరిగా తను కూడా దేవుని పాదాలమీద తలబెట్టుకోవచ్చనేది సంతోషం కలిగించింది. కొడుకు మంచితనాన్ని తలుచుకొని ఎక్కడలేని వాత్సల్యము **పొంగి పొరలింది. మనుమరాల్ని దగ్గరకు లాక్కొని, ఒకటే ముద్దుల వర్షం కురిపించాడు.** తాత మీసాలను, పెరిగిపోయిన గడ్డాన్ని ఆడిస్తూ బుగ్గలుపై చిన్నారి చేతులతో మనవరాలు వ్రాయటం మొదలుపెట్టింది.

ముసలాడి తీర్థయాత్రకు ఏర్పాట్లు జరిగినై. కోడలు— మామ ధోవతి ఉతికి మకిలి పోగొట్టింది. కొడుకు చిరిగి పోయిన చెప్పులు మాదిగ వాని దగ్గర కుట్టించుకు వచ్చాడు. ఎనిమిది లావుపాటి జొన్న రొట్టెలు కోడలు చేసిచ్చింది. వాటి మధ్యలో మిరపకారం, ఉల్లిపాయలు వేసి దుత్తికట్టింది. నడుముకు ఉత్తరీయం కట్టుకుని, గొంగళి భుజంమీద వేసుకుని పండరికి బయలు దేరాడు. కొడుకు అతనికి ఎనిమిది తొమ్మిదిదణాల చిల్లర ఖర్చుల కిచ్చాడు.

'తేవతేవకు వెళ్తాస్తారా వెళ్తాస్తారా' అంటూ ఇంట్లోనే అటు ఇటూ తిరగసాగాడు. మనసులో ఎంత ప్రయత్నించినా అర్జునుడుకి ఇంట్లో నుంచి బయట కడుగు పడలేదు. విస్మయంతో, మనమడు వచ్చి అతని ఉత్తరీయం క్రిందకు లాగుతూ "నాకు బటాణీలు— మిఠాయి తెచ్చిపెడతావుగా తాత ?" అంటే. **ముసలాడు— "హ తెచ్చిపెడ** తాను నా బిడ్డకు—" అన్నాడు. మళ్ళీ కొడుకు కోడలుతో అన్నాడు.

రామారావు 'ఎ' సెక్షన్ నించి 'సి'కి మారాడు 'ఎ' సెక్షన్ క్రికెట్ కాప్టెన్ అతని దగ్గరకొచ్చి "రామం, నేను నీకు నేర్పిన చిట్కాలన్నీ మర్చిపో!" అన్నాడు.

సుబ్బారావు (ఆమలాపురం)

"పిళ్ళని జాగ్రత్త, త్వరలోనే నేను తిరిగి వస్తాను—"

కోడలు అన్నది. "మంచిది. ఇక బయలు దేరండి ఎండెక్కక ముందే ఎంత నడిస్తే అంత మంచిది—"

భుజంమీదున్న గొంగళి అంచులు చంక క్రిందకు లాక్కుంటూ అర్జునుడు బయలు దేరాడు. మూటలో కట్టిన చెప్పులజత బయటకు లాగి వూరు బయటకు వచ్చాడు. కొడుకు వూరి బయటగేటుదాకా పంపించటానికి వచ్చాడు. అక్కడికి వచ్చాక అన్నాడు "త్వరగా తిరిగిరా. దర్శనం చేసుకుని. జాగ్రత్తగా వెళ్ళు. రొట్టెలు బిగిసిపోయి తినటానికి వీలుకాకపోతే ఏదో హోటల్లో కొనుక్కుతిని— ఇంకా డబ్బివ్వనా ?

"వద్దు— వద్దు — నాదగ్గరుంది." కొడుకు వెనక్కి తిరిగిగాడు. ముసలాడు నడవటం మొదలెట్టాడు. అర్జునుడు— హరిజనుడు పండరి దారి పట్టాడు.

కొంత దూరం మంచిరోడ్డుమీదా కొంత లెక్క కాలిబాటన నడవాలి. అలిసిపోయినట్లనిపిస్తే త్రోవ ప్రక్కనేదో చెట్టు చూచుకుని దాని నీడలో అలసట తీర్చుకోవటం— మళ్ళీ త్రోవ **పట్టడం. బాటసారులతో బాతుగు మాట్లాడుతూ తొందర తొందరగా నడిచి పోవటం రాత్రయే** సమయానికే వూరు చేరటం— ధర్మశాలలో మూట పడేయటం— రొట్టె తినటం— గొంగళి పరచుకుని దానిమీద పడుకోవటం. తెల్లవారు జామున చుక్క పొడవగానే మళ్ళీ బయలు దేరటం అర్జునుడు తెల్లవారేటప్పటికి యాత్ర పూర్తిచేసి ఆ పుణ్య నగరానికి చేరాడు.

సుఖాల పేటికయైన పండరి ధన్యురాలు. ఈ పండరికి క్రితం, ఎంతమంది స్వాములు వచ్చి వెళ్ళారు. ఎంత మంది పాదాలు ఈ పుణ్యభూమి తొక్కినది. యోగులలో రాజులాటి జ్ఞానదేవుడు, ఆయన గురు పరాత్పరునితో నివృత్తి; ఆ మెట్లు. ఇటు ముక్తాయి— ఆ భోలానాముడు అతని దాసి జనీ. దేహుకు చెందిన పిచ్చివాడు. అరఖెండీ నుంచీ వచ్చినవూరి, తెరధోకీ నుంచి వచ్చిం కుమ్మరి మంచి—పంచముడు. ఈ పండరిధన్యం అయినది. స్వాముల చెబుతారు

"చరాచరములు ఎప్పుడు లేవో— అప్పుడు కూడా ఉన్నది పండరిపురము—" అలాటి పండరిపురం ప్రవేశించగానే అర్జునుడు వ్యాకులత అంతమొందింది. చంద్ర భాగావది కనుపించగానే రెండుచేతులూ యెత్తి దండం పెడుతూ 'పుండరీక వరదాహరి విఠల్' అని అరిచాడు. చంద్రభాగా నదీతీరంలో.

ఇసుకమీద వైష్ణవుల ఉత్సవము జరుగుతున్నది. చాలా మంది భక్తులు చేరి ఉన్నారు. ఆడ మగా, ఉచ్చులు, నీచులు పిన్నలూ పెద్దలూ అందరూ చంద్రభాగానదీ నిర్మల జలాలలో తమ పాతకాలు కడిగి వేసుకుంటున్నారు. 'హరివోం — హరివోం—' అంటూ మునకలు వేస్తున్నారు. ఆ దృశ్యం చూచి అర్జునుడు ఉత్సాహంతో ఉప్పొంగి పోయాడు. ఇసుకలో కాళ్ళు ఇరుకయి పోవటంతో ఆగిపోయి ఆ ఉత్సవం వంక చూస్తూ ఉండి పోయాడు. ఏకా ఏకీ అతని కనిపించింది. తను కూడా వాళ్ళల్లో ఆ రద్దీలో కలిసిపోయి — నీళ్ళల్లో మునగాలని పావనుడు కావాలని, నిర్మలుడు కావాలని. ఆభావం కలుగగానే భుజంమీద మూట సర్దుకుని కాళ్ళు ఇసుకలో నుంచి లాక్కుని ప్రవాహం దగ్గరగా సన్నాటంగా వెళ్ళాడు. కాని రద్దీ ఎక్కువై ఇరుకున పడ్డాడు. స్నానానికి దిగిన వాళ్ళు మంచి - మంచి బట్టలు కట్టుకుని తిరిగి వస్తున్నారు. వాళ్ళని తను తాకుతానేమోననే భావం కలుగగానే తాబేలులా ముడుచుకు పోయాడు అర్జునుడు. ప్రక్కకు తప్పుకున్నాడు. ఈ పెద్దల సమూహంలో జొరబడి తను స్నానం ఎలా చేయగలడు ? వాళ్ళ శరీరాల మీద అమంగళకరమైన తన శరీరం తాలూకు నీళ్లు చింది వాళ్లు మైల పడ్తారు. అందుకని తానిక్కడ స్నానం చేయడు. ఇంకా బాగా క్రిందకు పోయి చేస్తాడు. గోపాల్ ఘాట్ దగ్గరగా పోవాలి. పంచముడు అర్జునుడు ఇంకా క్రిందికి, క్రిందికి పోయాడు

ఆ మంగళకరమైన తన శరీరం మీద నుంచి నీళ్లు చింది ఇంకెవరి శరీరం మీదా పడవనే నమ్మకంగానే, మూట క్రింద బెట్టాడు. ఉత్త

41వ పేజీ చూడండి

